# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 20 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5


## బంగారం అంటేనే భరోసా

కాలాలు మారిన కనకం ప్రత్యేకత మారదు... ఆల్ టైమ్ హై లో పసిడి ధరలు.. లక్షకు చేరువలో తులం బంగారం



2

# చెరగని రక్తపు మరక

**ఇంద్రవెల్లి ఘటనకు 44 ఏళ్లు**

**నిర్బంధం నుండి స్వేచ్ఛ లోకి**

**నేడే ఇంద్రవెల్లి సంస్మరణ దినోత్సవం**

**అధికారి కంగా నేడు సంస్మరణ సభ**

**హాజరు కానున్న మంత్రి సీతక్క**

**ఇంద్రవెల్లి ఘటణ బాదిత కు టుంబాలకు ఆర్థిక సహాయం**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** భూమి కోసం, భుక్తి కోసం విముక్తి కోసం...మావ నాటే మావ రాజ్య్ ( మా ఊళ్ళో మాదే రాజ్యం) అనే నినాదంతో ఆదివాసి గిరిజన రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కు దిగారు. ఈ ఆందోళన కార్యక్రమానికి రూపకల్పన చేసేందుకు ఆదివాసి గిరిజనులు ఇంద్రవెల్లి లో పెద్ద ఎత్తున తరలి వచ్చి సమావేశం అయ్యారు. ఈ సమావేశం కొరకు అదికారులు అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి చివరి క్షణంలో రద్దు చేశారు. ఈ సమావేశం అనుమతి రద్దు అయినట్లు తెలియక వేలాది మంది ఆదివాసి గిరిజ ను లు ఎప్రిల్ 20,1981 న ఇంద్రవెల్లి లో బహిరంగా సభ నిర్వహించారు. ఎలాంటి సభలు సమావేశాలు జరుపేందు కు అనుమతి లేదని, ఎక్కడి వారు అక్కడికి వెళ్లి పోవాలని పోలీసులు హెచ్చరించారు. అంతే కాదు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను కూడా మోహరించారు. అయినా సభ ఏర్పాట్లు జరుగుతున్న సమ యంలోనే ఒక గిరిజన మహిళ తో ఒక పోలీసు కానిస్టేబుల్ తో మాటా మాటా పెరిగి ఆమె పై చెయ్యి చేసుకున్నాడు. దీంతో ఆ మహిళ తిరిగబడి తన దగ్గ ర ఉన్న పంట కొడవలితో పోలీస్ కానిస్టేబుల్ పై దాడి చేసింది దీంతో ఆ పోలీసు కానీస్టేబుల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఒక్క సారిగా రెచ్చి పోయి న పోలీసులు సభ కు హాజరైన ఆదివాసి గిరిజనుల పై తుపాకీ గుళ్ళ వర్షం కురిపించారు. విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. దీంతో వందలాది మంది గిరిజనులు నేలకొరి గారు. అనేక మంది గిరిజనులు తమ ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది ఆదివాసి గిరిజ నులు గాయపడ్డారు. చెట్టు కొక రు పుట్టకొకరు చెల్లాచెదురై పోయారు. అధికారికంగా మాత్రం కేవలం ఈ కాల్పుల్లో 13, మంది మాత్రమే మృతి చెందారని ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతిఏటా ఎప్రిల్ 20 న ఇంద్రవెల్లి లో అమర వీరుల సంస్మ రణ సభ నిర్వహిస్తూ వస్తున్నారు. ఇంద్రవెల్లి సమీపంలో పీపుల్స్ వార్ అనుభంద సంస్థ అయిన గిరిజన రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అమరుల స్తూపం నిర్మించారు. ఈ స్థూపం

..మిగతా 2లో



## సింగరేణి హైస్కూల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు
# అనుమతి మంజూరు

ధ్రువీకరణ పత్రం జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈ ఏడాది నుంచి తరగతుల ప్రారంభం




3




5

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా
# దిశ దశ మార్చేద్దాం

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క వెల్లడి నిర్మల్ జిల్లా కేంద్రంలో సుదీర్ఘ సమీక్ష సమావేశం



## బంగారం అంటేనే భరోసా

### కాలాలు మారిన కనకం ప్రత్యేకత మారదు...

### ఆల్ టైమ్ హై లో పసిడి ధరలు..

### లక్షకు చేరువలో తులం బంగారం..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** పసిడి ధర పై పైకి.లక్షకు చేరువలో తులం బంగారం.పెళ్లిళ్ల సీజన్,ట్రంప్ సర్కార్ నిర్ణయాలతో రోజు రోజుకు పడిపోతున్న స్టాక్ మార్కెట్లకు తోడు డాలర్ విలువ తగ్గడంతో పసిడి ధర పరుగులు పెడుతుందనీ నిపుణులు అంటున్నారు.జీఎస్టీ,ఇతర సుంకాలతో కలిపి తులం స్వర్ణం లక్షకు చేరుకోవడానికి నెలలు కాదు రోజులే మిగిలివుందనీ అంచనా వేస్తున్నారు.ఇప్పటికే అల్ టైమ్ హై లో పసిడి ధర వుంది.అసలు ఎందుకింత డిమాండ్ బంగారానికి అంటే బంగారానికి వున్న గొప్పతనం అలాంటిది మరి.వేమన తన సుమతీ శతకం లోనే చెప్పాడు కంచు మ్రోగినట్టు కనకంబు మ్రోగునా అని బంగారానికి వున్న గొప్పతనం గురించి.రాజుల కాలంనాటి నుండి నేటి వరకు బంగారానికి వున్న ప్రత్యేకత అలానే ఉంది.కాలాలు ఎన్ని మారిన కనకం ప్రత్యేకత మాత్రం మారదు. పసిడి హొదాతో పాటు అలంకార ప్రాయంగా మాత్రమే వినియోగించేవారు అనేది పాత మాట.కానీ హొదా,అలంకరణ వస్తువు మాత్రమే కాదు బంగారమంటేనే భరోసా అనేది నేటి మాట.అర్థ రాత్రి ఆపద వచ్చిన ఇంట్లో బంగారం వుంటే ఆ భరోసా నే వేరంటున్నారు చాలా మంది. బంగారం పై పెట్టుబడి భరోసాతో పాటు కుటుంబ భద్రతకు దోహదపడుతుంది అంటున్నారు నిపుణులు.రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి, 2035 నాటికి బంగారం విలువ గణనీయంగా పెరుగుతుందని అంచనా వేశారు.బంగారం ఔన్సుకు 30,000 వేల డాలర్ల కి చేరుతుందని తన గ్రంథంలో పేర్కొన్నాడు.ఏది ఏమైనా బంగారం ధర పెరుగుదల చూస్తే రానున్న రోజులలో పసిడి సామాన్యులకు అందని ద్రాక్ష పండు సామెత లాగే మిగిలిపోనుందా...!అంటే అవుననే అనిపిస్తుంది.



## ఇందిరా మహిళా శక్తిగ్రంథాలయఅదనపు భవన శంకుస్థాపన మంత్రి సీతక్క

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)** నిర్మల్ గ్రామీణ మండలంలోని నాగ్నాయిపేట గ్రామంలో శనివారం రాత్రి ఇందిరా మహిళా శక్తి భవనం, గ్రంథాలయ అదనపు షెడ్డు నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలను ఆవిష్కరించిన మంత్రి సీతక్క, పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# చెరగని రక్తపు మరక

**మొదటి పేజీ తరువాయి...**

వద్ద ఏ టా ఎప్రిల్ 20 న ఆదివాసి గిరి జనులు అమర వీరులకు నివా ళులు అర్పిస్తున్నారు. ఇది అన వాయితీగా వస్తుంది. గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మ రణ దినోత్సవం, సభ అధికారి కంగా నిర్వహిస్తామని అప్పట్లో బిఆర్ఎస్ పార్టీ నేతలు చెప్పిన మాటలు ఆచరణలో సాధ్యం కాలేదు. తెలంగాణ ఏర్పడ్డాక కూడా అమరవీరులకు నివా ళులర్పించేందుకు పలు ఆంక్ష లు విధించారు. పరిమితి సం ఖ్యలోనే పోలీసులు అనుమ తులు ఇచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య పలు ఆంక్ష లు విధిస్తూ అమరులకు నివా ళులర్పించేందుకు అనుమ తించారు. భారీ ర్యాలీలు, సభ లు సమావేశాలు నిర్వహించ రాదను పోలీసులు అప్పట్లో హెచ్చరికలు జారీ చేసేవారు. మరోవైపు ఇంద్రవెల్లి అమరవీ రులకు నివాళు లర్పించేందుకు అదిలాబాద్ ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ఆదివాసి సంఘాలనేతలు,



ప్రజా సంఘాల నేతలు పెద్ద ఎ త్తున ఈ ఇంద్రవెల్లి వస్తారు. అయితే మావోయిస్టు కదలిక లు ఉంటాయని గతంలో పోలీ సులు సభలకు అనుమతులు ని రాకరించేవారు.

### నేడు స్వేచ్ఛ గా

గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి తా ము అధికారంలోకి వస్తే ఇంద్ర వెల్లి లో సంస్మరణ సభకు అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు అమర వీరుల స్థూపాన్ని సైతం పర్యా టక కేంద్రంగా తీర్చిదిద్ది, స్మృతి వనం నిర్మిస్తామని హామీ ఇ చ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఈసారి ఇంద్రవెల్లిలో అమరులకు నివాళుల ర్పిం చేందుకు స్వేచ్ఛ కల్పించారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాల తర్వాత స్వేచ్ఛ లభించింది. ఇక్కడ సభ నిర్వ హించేందుకు స్వేచ్ఛ కల్పించా రు. ఇంద్రవెల్లి అమ-రవీరుల స్తూపం వద్ద స్మారక చిహ్నం ఏ ర్పాటుకు స్మృతి ఏర్పాటుకు కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి పనులు ప్రారంభిం చారు. అవి ప్రస్తుతం కొనసాగు తూనే ఉన్నాయి. అయితే నేడు అక్కడ అధికారికంగా సభ నిర్వహించేందుకు ప్రభు త్వం అనుమతించింది. నేడు ఇంద్రవెల్లిలో అమరవీరుల స్తూ పం వద్ద సంస్కరణ సభ నిర్వ హిం చనున్నారు. అందుకు ఏ ర్పాట్లు సైతం పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచా ర్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరు కానున్నారు. అంతేకాకుండా గతంలో ఇంద్ర వెల్లి ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు రూ 10 లక్షల చొప్పున దాదాపు 15 మంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేశా రు. నేడు స్వేచ్ఛగా ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించేందుకు ప్రభుత్వం వీలు కల్పించడంతో ఆదివాసి గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. ఈ



సభకు పెద్ద ఎత్తున ఆదివాసి గిరిజనలు, ఇతర సం ఘాల నాయకులు, కార్మిక కర్ష క సంఘాలు కూడా పెద్ద ఎత్తు న తరలి వచ్చి నివాళులర్పిం చేందుకు ఏర్పాట్లు సాగుతు న్నాయి. ఇదివరకే జిల్లా అధి కారులు ఇక్కడ జరుగు తున్న పనులను పలుసార్లు పర్యవే క్షించారు. మావోయిస్టుల ప్రా బల్యం పూర్తిగా తగ్గిపోవడం వల్ల జిల్లాలో ని ఇంద్రవెల్లి సభ కు అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ పో లీసులు ఒకవైపు నిఘా ఏర్పా ట్లు సైతం చేశారు. ఈ అమర వీరుల స్తూపం వద్ద జరిగే స్మార క సభ పై పోలీసుల డేగ కన్ను వేశారు.




## బడి పిల్లలకు విద్యా సామాగ్రి అందచేత

**కాగజ్ నగర్ రూరల్: ఏప్రిల్19 (ప్రజాజ్యోతి)** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు కాగజ్ నగర్ పట్టణానికి చెందిన వెరైటీ షాప్ ప్రతినిధి గోవింద్ భరద్వాజ్ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలు కూడా చదువులో రానివ్వాలి అన్న ఆశయంతో వారికి ఒక వెయ్యి కొలిచే స్కెల్స్, రెండు వేల వరకు పెన్సిల్ గీతలను తుడిచే రబ్బర్లు, ఐదు వందల పలకలు ఇరవై గొడుగులు మరియు నాలుగు ఫీట్ల వెడల్పు ఆరు ఫీట్ల పొడవు గల నోటీస్ బోర్డ్ ను మరియు ఇతర విద్యా సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరుగు విలాస్ ఈ పుష్పలత సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఎంతో పెద్దమనస్సుతో పేద పిల్లల చదువుల కొరకు బడి పిల్లలకు ఉపయోగపడే సామాగ్రిని అందించిన వెరైటీ షాపు వారికి ఉపాధ్యాయ బృందము కృతజ్ఞతలు తెలుపారు




## మళ్ళీ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### రాజా రమేష్, బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 19(చెన్నూరు)** ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన నిర్వహించబోయే రజతోత్సవ సభను అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు పన్నినా కెసిఆర్ పై ప్రజలకున్న అభిమానాన్ని అడ్డుకోలేరని బీఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం రోజున ఛలో వరంగల్ వాల్ రైటింగ్, వాల్ పోస్టర్ కార్యక్రమాన్ని నిర్వహించి, సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అబద్దపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతుల ఉసురు తీస్తున్నాడని, కాంగ్రెస్ సర్కార్ ఆకృత్యాలను ప్రజలే బొందపెట్టి మళ్ళీ బీఆర్ఎస్ పార్టీకే అధికారం కట్టబెడతారని ఆయన ఆకాంక్షిస్తూ, ఈ నెల 27న వరంగల్ కు లక్షలాదిగా ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని రాజా రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాధనబోయిన కృష్ణ, మంత్రి బాపు, అయిత సురేష్ రెడ్డి, మేడ సురేష్ రెడ్డి, బోగే భారతి, కొప్పుల రవీందర్, నయాబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఖానాపూర్‌లో ఇందిరమ్మ మోడల్ ఇల్లు ప్రారంభించిన

### మంత్రి సీతక్క, ఎం ఎల్ ఎ బొజ్జు పటేల్

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి మంత్రి సీతక్కప్రారంభించారు తదనంతరం భూభారతి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందులో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి మార్కెట్ చేర్మెన్ బుమన్న వైస్ మాజీథ్ జీసీసీ చెర్మన్ తిరుపతి పిఎస్ ఎస్ చైర్మన్శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ కిషోర్ కుమార్ అదనపు కలెక్టర్ ఆర్డివో రత్న కళ్యాణి ఎం ఆర్ వో సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హైస్కూల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు

### ధ్రువీకరణ పత్రం జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్

### ఈ ఏడాది నుంచి తరగతుల ప్రారంభం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి):** సింగరేణి ప్రాంతంలో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తీసుకున్న ప్రత్యేక చొరవతో సత్ఫలితానిచ్చింది. రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ సెక్టర్-3 పాఠశాలలో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు అయింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శాఖ నుండి ఆ పాఠశాలకు అప్లికేషన్ ను మంజూరు చేస్తూ ఏప్రిల్ 19వ తేదీన సర్టిఫికెట్ జారీ అయింది. సింగరేణి విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏడాది క్రితం సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ సీ.బీ.ఎస్.ఈ వారిని సంప్రదించారు. సింగరేణి పాఠశాలలు అన్ని రకాల సౌకర్యాలతో,ల్యాబ్ లు, క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది కూడా ఉన్నందువల్ల కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో



సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతించాలని కోరారు. దీనిపై గత ఏడాది డిసెంబరు నెలలో సీ.బీ.ఎస్.ఈ అధికారుల బృందం రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ ను గత ఏడాది డిసెంబర్ లో, ఈ ఏడాది ఫిబ్రవరిలో సందర్శించి అక్కడ గల వసతుల్ని పరిశీలించారు. సీ.బీ.ఎస్.ఈ బోధనకు ఈ పాఠశాల అనుకూలంగా ఉందని గుర్తించారు. ఈ నేపథ్యంలో మంగళవారం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈ పాఠశాలకు తమ అఫ్లియేషన్ (3630560) మంజూరు చేస్తూ సర్టిఫికేట్ ను జారీ చేసింది. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు సీబీఎస్ఈ తరగతులకు అనుమతులు ఇచ్చింది. దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ సీ.బీ.ఎస్.ఈ విద్యాబోధన ప్రారంభం కానుంది. సీ.బీ.ఎస్.ఈ బోధనతో సింగరేణి పాఠశాలలకు పూర్వవైభవం చేకూరనున్నదని కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీబీఎస్ఈ పాఠశాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

### అవగాహన సదస్సులో మంత్రి సీతక్కవెల్లడి

నిర్మల్ (ఖానాపూర్ )ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ) గత ప్రభుత్వ ధరణి పోర్టల్ ద్వారా ఉద్యమాల్లో నక్సల్స్ కొమరం భీమ్ పోరాట ప్రభావితాల్లో పారిపోయిన దొరలు తిరిగి తమ భూములు పట్టాలు పొందేందుకే ధరణి తీసుకొచ్చారని ఆరోపించారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో భూభారతి అవగాహన సదస్సులు రాత్రి ఆమె పాల్గొన్నారు సాగు రైతులకు మోసం చేసిన ధరణిని పాతాళంలోకి తొక్కి భూభారతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి సీతక్క అన్నారు. భూ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తూ, రైతుల భూములకు పూర్తి భరోసా కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టం తెచ్చిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క వివరించారు. భూభారతి (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై శనివారం రాత్రి ఖానాపూర్ ఎం పి డి ఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, స్థానిక ఎం ఎల్ ఏ బొజ్జు పటేల్ కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ప్రజల భూ సమస్యలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసిందన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవ్వడమే కాకుండా భవిష్యత్తులో భూ సమస్యలు, భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయన్నారు. ప్రజల ప్రయోజనార్థం ప్రభుత్వం ఎన్నో రోజులు కసరత్తులు చేసి, రిటైర్డ్ ఉద్యోగులు రెవెన్యూ ఉద్యోగులు న్యాయ నిపుణుల అంశాలు పరిగణలోకి తీసుకొని, ఎన్నో సంప్రదింపుల తర్వాత ఈ భూభారతి చట్టం రూపు దాల్చిందన్నారు. గ్రామీణ స్థాయిలో భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్



మాట్లాడుతూ, రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామా ప్రక్రియ తిరిగి వాడుకలోకి రానుంది అన్నారు. భూభారతి చట్టం కింద భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్న భూ యజమానుల పట్టాదార్ పాసు పుస్తకాలలో వారి భూమికి సంబంధించిన వివరాలు మ్యాపుల రూపంలో పొందుపరచబడతాయన్నారు. ఈ పద్ధతితో భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయబడతాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భూములకు సంబంధించి ఏవైనా వివాదాలు ఉంటే వాటిని తొలగించి, భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ధరణి పోర్టల్ లోలేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనుందని సూచించారు. ధరణిలోని వివరాల ప్రకారం భూభారతి రికార్డులలో వాటిని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే, రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపై అర్జీలు అందించవచ్చని సూచించారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీఓకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల భూమికి సంబంధించిన చిన్నచిన్న సమస్యలు మండల స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. భూ సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి జిసిసి చైర్మన్ తిరుపతి పి ఎస్ ఎస్ చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ భూమన్న మాజీద్ అధికారులు, ఆడివో రత్న కళ్యాణి ఎంఆర్ఓ సుజాత ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు పరిమితి పెంపు

### 14 క్వింటాళ్ల వరకు కొనుగోలు

### ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క

### ఆదిలాబాద్ జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రారంభం



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం రైతులనుండి జొ న్నల కొనుగోలును మార్క్ఫెడ్ ద్వారా ప్రారంభించిందని, మొ దట్లో 8 క్వింటాళ్ల వరకు పరి మితి కొనుగోలు ఉండగా నేడు దానిని 14 క్వింటాళ్ల వరకు పెం చడం జరిగిందని, ఇకనుండి రైతుల నుండి నేరుగా మార్కె ట్ యార్డులలో 14 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలంగాణ రా ష్ట్ర పంచాయతీరాజ్ శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర మా ర్క్ ఫెడ్ వారిచే ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘం గు డిహత్నూర్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ జొన్నల కొనుగో లు కేంద్రంను శనివారం మంత్రి సీతక్క, ఆదిలాబాద్ ఎంపీ గేడెం నగేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఎంఎల్ఏ పాయల్ శంకర్, డీసీ సీబీ చైర్మన్ భోజరెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా జొన్నలు సాగు చే స్తారని, జొన్నలకు ప్రభుత్వం మద్దతు ధర అందించేందుకు కృషి చేస్తుందని, ఎకరానికి 8.65 క్వింటాళ్ల కొనుగోలు చే యడం జరుగుతున్నదని, ప్ర భుత్వ ఆదేశాల రాగానే ఎక రానికి 14 క్వింటాళ్ల ను కొను గోలు చేసేందుకు ఒప్పుకోవడం జరిగిందనీ ఆన్నారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్విం టాలుకు రూ.3371 కి కొనుగో లు కేంద్రాలలో జొన్నలను కొను గోలు చేస్తునట్లు మంత్రి తెలి పారు. ఈ ప్రాంత రైతులు కొ నుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. రైతులు దళారు ల బారిన పడకుండా ప్రభుత్వ ము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తమ జొన్నలను విక్ర యించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఈ సంద ర్భంగా సూచించారు.రైతులు తమ పంటను ఎండబెట్టి ఆరి న తర్వాత మార్కెట్ యార్డుకు తీసుకురావాలని, మార్కెట్ యార్డ్ కు వచ్చేటప్పుడు పట్టా దారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, జీరాక్స్ కాపీలు తమ వెంట తీసుకు రా వాలని ఆన్నారు. ఈ కార్యక్ర మంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మార్కెటింగ్ అధికారి గజానన్, డిఎఓ శ్రీధర్ స్వామి, సంభందిత అధికారులు ప్రజా ప్రతినిధులు, రైతులు, తదిత రులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో భూ భారతి పేరుతో మంత్రులు చేసింది ఏమీ లేదు

### టైంపాస్ కోసం పర్యటన.. మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** భూ భారతి పేరుతో అదిలాబా దు జిల్లాలో మంత్రి పోగులేటి, సీతక్క ల పర్యటన రైతులకు చేసింది ఏమీ లేదని మాజీ మంత్రి జోగు రామన్నఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగా నికి రైతుబంధు, రైతు భీమా రాక, రైతుకు ప్రోత్సాహం కరు వైందని మాజీ మంత్రి జోగు రా మన్న దుయ్యబట్టారు.బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేసే దిశగా ప్రతి ఒ క్క కార్యకర్త ముందుకు రావా లని మాజీమంత్రి జోగు రామ న్న పేర్కొన్నారు. శనివారం జి ల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మాజీ మంత్రి జోగు రామన్న కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశా రు. మొదట పార్టీ కార్యాల యంలో రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవి ష్కరించారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ ఈనెల 27న కెసిఆర్ చేపట్టే సభ చరి త్రలో నిలిచిపోతుంది అన్నా రు. అందుకు తగ్గ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేస్తామన్నారు. కాంగ్రెస్ బెదిరింపులకు అరెస్టు లకు బి ఆర్ఎస్ పార్టీ కార్యక ర్తలు ఎప్పుడు కూడా వెనక డుగు వేయకుండా కుటుంబం లో పనిచేయడం జరుగుతుంద న్నారు. అలాగే కెసిఆర్ సభ వే దిక ద్వారా కార్యకర్తల్లో నూత న ఉత్సహాన్ని నింపనుందని, అన్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, అన్ని వర్గా ల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ కా ర్యక్రమంలో. మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, అలా ల్ అజయ్, నారాయణ, ప్రహ్లా ద్, అష్రాఫ్, యూనిస్ అక్బాని, సాజితుద్దీన్,సలీం పాషా, కస్తా ల ప్రేమల, స్వరూప, బొడగం మమత, తదితరులు పాల్గొ న్నారు.

# దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇం ఛార్జి మంత్రి సీతక్క

### దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో దివ్యాం గులు ఆత్మగౌరవంతో జీవించా లనే కర్తవ్యం రాష్ట్ర ప్రభుత్వాని దని, ప్రభుత్వం అందించే సహా య సహకారాలను సద్విని యోగం చేసుకోవాలని తెలం గాణ రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫ రాలశాఖ మంత్రి ధనసరి అన సూయ సీతక్క స్పష్టం చేశారు. అదిలాబాద్ పట్టణం లోని ఇం దిరా ప్రియదర్శిని స్టేడియంలో, ఇచ్చోడ లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం దివ్యాం గులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు.బోథ్ మండ లం లోని దన్నూర్ గ్రామం లో నూతన వంతెన నిర్మాణం 0/0 50 కి.మీ లు ఆర్ బి రోడ్డు నుం డి దన్నూర్ బి గ్రామం వరకు 3 కోట్లతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులకుపంచా యితి రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభి వృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా మంత్రి సీతక్క ఎంపీ గెడం నగేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా.శాసన స భ్యులు పాయల్ శంకర్, డైరెక్ట ర్ శైలజ, వికలాంగుల కార్పోరే షన్ ఛైర్మెన్ వీరయ్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. దీనికి ముందుగా ఇచ్చోడ, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు సహాయ ఉప కరణాలు పంపిణీ చేశారు. దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని, దివ్యాంగులు ఆత్మ గౌర వం తో జీవించాలని ప్రభుత్వం కన్న బిడ్డల్లా చూసుకుంటున్న దని, ఆత్మ విశ్వాసాన్ని నింపేం దుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుం దనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శనివారం అదిలా బాద్, ఇచ్చోడ మండల కేంద్రం లో జిల్లా సంక్షేమశాఖ అధికా రి మిల్క అధ్యక్షతన దివ్యాం గులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించే కార్యక్ర మానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మం త్రి సీతక్క మాట్లాడుతూ ది వ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉప కరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, వారిని ఆత్మ గౌరవంతో జీవించేలా చేయడ మే ప్రజా ప్రభుత్వ ప్రథమ ల క్ష్యం అని అన్నారు. అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకర ణాలను అందించడం జరుగు తుందని తెలిపారు.ఈ సహా య ఉపకరణాలను తీసుకున్న లబ్ధిదారులు పునరుత్తేజంతో తమ జీవితాన్ని కొనసాగించా లని , వైకల్యం అనేది ఏదో ఒ క్క అవయవానికి మాత్రమే ఉంటుంది కాబట్టి వైకల్యం ఉ న్న అవయవాన్ని గురించి వేద నకు గురికాకుండా ఆరోగ్యంగా ఉన్న మిగతా అవయవాలతో ధైర్యంగా ముందుకు వెళ్లే ప్రయ త్నం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాం గుల సంక్షేమానికి కట్టుబడి ఉం దని, ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యో గ అవకాశాల కోసం ప్రత్యేకం గా ఒక వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి వివిధ రకాలుగా ప్రోత్సాహకా లు, అందించడం జరుగుతుం దని అన్నారు. ఇందిరమ్మ ఇం డ్లు, యువ వికాసం వంటి వివి ధ సంక్షేమ పథకాలు అందిం చేందుకు కృషి చేయడం జరు గు తుందన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం వారు చిరు వ్యాపారం చేసుకునేందుకు వీ లుగా లోన్లు, ప్రత్యేకంగా వాహ నాలను రూపొందించడం జరు గుతుందని, త్వరలోనే ఆ కా ర్యక్రమం (బ్యాట్రి సైకిల్) ప్రారం భించనున్నట్టు తెలిపారు. ది వ్యాంగులు ప్రభుత్వం కల్పిస్తు న్న అన్ని రకాల సేవలను విని యోగించుకోవాలని ఆన్నారు. అనంతరం అర్హులైన దివ్యాంగు లకు సహాయ ఉపకరణాలు మంత్రి సీతక్క ఎంపీ గెడం నగేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా. , శాస న సభ్యులు పాయల్ శంకర్, డైరెక్టర్ శైలజ, వికలాంగుల కార్పోరేషన్ ఛైర్మెన్ వీరయ్య లతో కలిసి అందించారు. అనంతరం దన్నూర్ గ్రామ ప్రజ ల చిరకాల కోరిక నెరవేర్చడం జరిగిందనీ, బోథ్ మండలం లో ని దన్నూర్ లో 0/050 కి.మీ లు ఆర్ బి రోడ్డు నుండి దన్నూ ర్ బి గ్రామం వరకు 3 కోట్లతో నూతన వంతెన నిర్మాణ పను లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భం గా మంత్రి సీతక్క నిర్మాణ ప నులను దగ్గరుండి నాణ్యతతో కూడిన పనులను చేయించు కోవాలని, ఒకసారి ఏదైనా ని ర్మాణ పనులు చేపడితే దశాబ్ద కాలంగా చెక్కుచెదరకుండా ఉండేలా క్వాలిటీ లో వెనుకడు గు వేయద్దని తెలిపారు . అనం తరం అంగన్వాడి టీచర్లు ఏ ర్పాటు చేసిన పోషణ పక్షం కా ర్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డి డబ్లుమిల్కా, ప్రజాప్రతినిధులు, దివ్యాంగు లు, మెడికల్ సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.



## విద్యుత్ లెవెన్ కె.వి తీగలు తెగిపడి 5 ఎద్దుల మృతి

**ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** విద్యుత్ షాక్ తో ఎద్దుల మృ తి చెందిన ఘటన ఒకటి ఇచ్చో డ మండలంలో చోటు చేసు కుంది.శుక్రవారం రాత్రి కురిసిన ఈదురు గాలులకు ఇచ్చోడ మండలంలోని గాయిత్ పల్లి, గుండి వాగు, కేశవ్ పట్నం తది తర ప్రాంతాలలో పెద్ద ఎత్తున చెట్లు రోడ్లపై విరిగిపడ్డాయి. వి ద్యుత్ స్తంభాలు కూడా నేల కొ రిగాయి. విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఇందులో భాగం గా గుండివాగు, గాయత్ పల్లి, కేశవపట్నం గ్రామాల మీదుగా వెళుతున్న 11 కెవి విద్యుత్ లైన్ తీగలు తెగిపడ్డాయి. కేశవ పట్నం గ్రామానికి చెందిన రైతు లు శనివారం ఉదయం పశుగ్రా సం కోసం ఎద్దులను బయటకు వ దిలేశారు. అవి మేత మేసు కుంటూ ఒక వ్యవసాయ భూ మిలో విద్యుత్ స్తంభాలు కింద పడి ఉండడంతో అటువైపుగా ఎద్దులు వెళ్లడంతో ప్రమాద వ శాత్తు విద్యుత్ తీగలు తెగిపడి ఉన్న వాటిని దాటుతున్న తరు ణం లో విద్యుత్ ఘాతానికి ఆ ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ మేరకు ఇచ్చోడ రెవెన్యూ అధికారులు పంచ నామ నిర్వహించి కేసు నమో దు చేసి దర్యాప్తు జరుపుతు న్నారు. దాదాపు రైతులకు ఐదు లక్షల వరకు నష్టం సంభ వించి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ పేద రైతులకు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.



# ఆదివాసీలు ఉన్నత చదువును అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలి





### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
### గాదిగూడ మండలం కొలమ గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ.
### పాల్గొన్న 200 ప్రజలు
### జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, గైనకాలజీ, ఇంన్టి విభాగాల నందు వైద్య సేవలు.
### యువతకు గంజాయి మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన.
### అత్యవసర సమయాలలో డయల్ 100 ను సంప్రదించాలి.
### యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ.

**నార్నూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)** మారుమూల ఆదివాసి తండాలలో గ్రామాలలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలని సదుద్దేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున గాదిగూడ మండలంలోని కొలమ గ్రామం నందు జిల్లా వైద్యశాఖ సహకారంతో ఉచిత మేగా వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రారంభించడం జరిగింది. మొదటగా గ్రామ ప్రజలు జిల్లా ఎస్పీకి డప్పు వాయిద్యాలు నడుమ స్వాగతం పలికి సభా స్థలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువతకు చదువుపై ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. చదువు వల్లే ఆదివాసీలు అభివృద్ధి చెందుతారు అని తెలిపారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకోడానికి ప్రోత్సహించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. అదేవిధంగా గంజాయి సమాజంలో చీడపురుగు అని, గంజాయి పండించడం వల్ల, వాడడం వల్ల సమాజ శ్రేయస్సుకు నష్టం కలుగుతుందని తెలియ జేశారు. గంజాయి పండించడం వల్ల ప్రభుత్వం వల్ల వచ్చే లబ్ధిని కోల్పోతారని, గంజాయి కేసులు నమోదు చేపడతాయని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని క్షణాల విధిలో జిల్లా పోలీసు యంత్రాంగం తమకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరిస్తుందని తెలియజేశారు. జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి గ్రామంలో వైద్యశాఖ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రారంభించి ఆదివాసులకు అన్ని రకాలుగా వైద్య సదుపాయాలు చెరువలోకి తీసుకురావడం సంతోష భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గైనకాలజీ, ఈఎన్టీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ కి సంబంధించిన డాక్టర్లు ఆదివాసీలకు వైద్య సేవలను అందించడం . వైద్య సేవలను తీసుకున్నానంతరం ప్రజలు ప్రతి ఒక్కరికి సరైన మెడిసిన్ ఉచితంగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ అడిషనల్ డి ఎం హెచ్ ఓ మనోహర్ నార్నూర్ సీఐ రహీం భాష, వైద్య సిబ్బంది, గాదిగూడ ఎస్ఐ నాగనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా దిశ దశ మార్చేద్దాం

### అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క వెల్లడి
### నిర్మల్ జిల్లా కేంద్రంలో సుదీర్ఘ సమీక్ష సమావేశం

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి )** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా దిశ దశ అభివృద్ధిలో మార్చేద్దామని ఇంచార్జ్ మంత్రి సీతక్క అన్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమం పై ఉమ్మడి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న మంత్రికి పోలీసులు గౌరవ వందనం ఇచ్చారు. అనంతరం, మహిళా పోలీసులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శివాంగి' బృందాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఇది రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. జిల్లాలోని సమాఖ్య సంఘాలకు, మెప్మాలకు మంజూరైన చెక్కులను మంత్రి, కలెక్టర్ అభిలాష అభినవ్, ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేశారు. బ్యాంకు లింకేజీ, రుణాల మంజూరు, వసూలులో నిర్మల్ జిల్లా ప్రగతిశీలంగా ఉందని మంత్రి ప్రశంసించారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, టెండర్ దశ నుంచే పనులు వేగవంతంగా ప్రారంభించి, వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ ప్రారంభం కాని పనులకు వెంటనే కొత్త టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ఆలస్యం చేస్తున్న గుత్తేదారులకు నోటీసులు జారీ చేసి పనులు పూర్తి చేయించాల్సిన అవసరం ఉందని సూచించారు. పనులన్నీ నాణ్యతతో ఉండాలని స్పష్టం చేశారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు అభివృద్ధి పనులను పూర్తిచేయడం ఇంజనీరింగ్ అధికారుల బాధ్యత అని తెలిపారు. కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. సాగునీరు చివరి తడి వరకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో త్రాగునీటి సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పనులను వేగంగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్రాగునీటి సమస్యలు ఎదురవకుండా ముందస్తు ఏర్పాట్లు చేశామని, సాగునీరు అందించేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. అనంతరం జిల్లాల వారీగా అభివృద్ధి పనులపై మంత్రి చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే దండే విటల్, పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, ఖానాపూర్, సిర్పూర్, అసిఫాబాద్, బోథ్



ల శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్ పటేల్, పాల్వాయి హరీష్ బాబు, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఇతర ప్రజా ప్రతినిధులు, ఐ సి డి ఎస్ సెక్రటరీ అనితా రామచంద్రన్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కుష్బూ గుప్త, దీపక్ తివారి, కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడలో విలేకరులకు అవమానం




### వార్తలు కవర్ చేయడం వారి బాధ్యత కదా అని చేతులు దులుపుకున్న మంత్రి
### పట్టించుకోని అధికారులు
### విలేకరులకు సీట్లు ఇవ్వండి అని ఎమ్మెల్యే మొరపెట్టకున్నా పట్టింపు లేదు
### నిరాశ నిస్పృహలతో వెనుదిరి గిన విలేకరులు
### కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం తో దివ్యాంగులకు సహాయ ఉ పకరణాలు పంపిణీ
### కేంద్ర ప్రభుత్వం పథకాలపై రాష్ట్ర ప్రతినిధుల పెత్తనం
### ఆహ్వానం ప్లెక్సీలోమోడీ పోటో పెట్టలేదని ఎంపీ గోడం నగేష్ అసహనం

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మంత్రి సమ క్షంలో విలేకరులకు అవమానం జరిగింది. అధికారిక కార్యక్రమా నికి ఆహ్వానించి అవమాన ప రిచారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం తో స్త్రీ శిశు , విక లాంగుల సంక్షేమం శాఖ ఆధ్వ ర్యంలో శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం లో దివ్యాంగులకు సహాయ ఉ పకరణాలు పంపిణీ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి తెలంగాణ రాష్ట్ర పం చాయతీ రాజ్, స్త్రీ శిశు విక లాంగుల సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనుసూయ (సీతక్క), మాజీ కేంద్ర మంత్రి వేణుగోపా ల చారి, ఆదిలాబాద్ ఎంపీ గో డం నగేష్, ఎమ్మెల్సీ దండే విట ల్, స్థానిక ఎమ్మెల్యే అనిల్ జా దవ్, డిసిసిబి చైర్మన్ అడ్డి భో జారెడ్డి, స్థానిక మార్కెట్ కమి టీ చైర్మన్ సవితా కోటేశ్వర్, జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అ ఖిల్ మహాజన్, ఎఎస్ పి కాజ ల్ సింగ్ ఐపీఎస్, జిల్లా సంక్షే మ అధికారిణి మిల్కా తో పా టు స్థానిక సిఐ బీమేష్,ఎస్ఐ తిరుపతి, పలువురు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ ఎస్ పార్టీల నా యకులు తదితరులు హాజర య్యారు. మొదట కార్యక్రమా న్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ ప్రారంభించారు. వార్తలు క వర్ చేయడం కోసం విలేకరుల ను పిలిచి తమకు ఎక్కడ కూ డా కూర్చోవడం కోసం కుర్చీలు ఏర్పాటు చేయలేదని విలేకరు లు కార్యక్రమంలో ను బహి ష్క రణ కు పిలుపు నిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విలేక రులు కూర్చోవాలని, వారికి కూర్చోడానికి స్థలం ఇవ్వాలని పదే పదే చెప్పినా ఎవరూ ప ట్టించుకోలేదు. మంత్రి సీతక్క కలుగు చేసుకుని ఎలా అయి నా వార్త కవర్ చేయడం వారి బాధ్యత కదా అని చేతులు దు లుపు కున్నారు. కానీ విలేకరు లు వసతులు ఏర్పాటు పై ఏ మాత్రం అధికారులకు గాని, సంబంధిత నాయకులకు గాని సూచనలు ఇవ్వలేకపోయారు. దీంతో విలేకరులు తీవ్ర నిరాశ కు గురయ్యారు. కార్య క్రమాని కి పిలిచి వసతులు ఏర్పాటు చేయకుండా విలేకరులను అ వమానపరచడం పట్ల అసహ నం వ్యక్తం చేశారు. ఆదిలాబా ద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ దివ్యాం గులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం మంచిదే కా ని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక స హా యం తో దివ్యాంగులకు ఈ స హాయ ఉపకరణాలు పంపిణీ చేసే అధికారులు ప్రోటోకాల్ మరిచి పోతున్నారని, కేంద్ర ప్ర భుత్వం కార్యక్రమానికి కనీసం ఆహ్వానం ప్లెక్సీ లో ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ పోటో పెట్టలేదని, తమ ఎమ్మెల్యే పా యల శంకర్ స్థానికంగా లేక పో వడం వల్ల ఎలాంటి గొడవ లేద ని, ఒక వేళ ఈ కార్యక్రమం లో పాయల శంకర్ ఉన్నట్లైతే అధి కారులను నిల దీసేవారని, ఇక నుంచి ఇలాంటి తప్పులు చేస్తే సహించేది లేదని హెచ్చరించా రు. వెంటనే జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా కలుగ చేసుకొని ఎంపి చూపించిన పొరపాట్లు ఇక నుంచి జరుగకుండా చూస్తా మని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క, ఎంపీ,ఎమ్మెల్యే లు చేతుల మీదుగా దివ్యాంగు లకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు.



# మంత్రి సీతక్క చేతుల మీదుగా జొన్నల కేంద్రం ప్రారంభం

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ యార్డులో జొన్నల కొను గోలు కేంద్రాన్ని మంత్రి ధనసరి సీతక్క ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపి గోడం నగేష్, ఎమ్మెల్సీ దండే విట్టల్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వికలాంగు ల కార్పొరేషన్ చైర్మన్ ముత్తి నేని వీరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లు తదితర ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.ప్రస్తుత నిబంధనల ప్రకారం ఎకరాకి ఒక్కో రైతు నుంచి 8.65 క్విం టాళ్లు మాత్రమే కొనుగోలు చే యాల్సి ఉండగా, రైతుల, కాం గ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ఆ పరిమితిని ఎకరా కు 14 క్వింటాళ్ల కొనుగోలు కు ప్రజాప్రభుత్వం పెంచడం జరి గింది అని, ఆదిలాబాదు లో ఎక్కువగా జోన్న సాగు చేస్తు న్న రైతులకు ప్రజాప్రభుత్వం అండగా నిలుస్తుంది అని, ఎ వరు అధైర్య పడద్దు అని మం త్రి సీతక్క చెప్పారు. రైతుల కొనుగోళ్లలో అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకో వాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అలాగే పట్టణం లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడి యంలో, ఇచ్చోడ లోని జిల్లా పరిషత్ పాఠశాల లలో ది వ్యాంగులకు ఉచిత ట్రైసైకిల్స్ పంపిణి చేశారు. దనోరా బి లో వంతెన పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పా ర్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగు ణక్క, కరీంనగర్ జిల్లా గ్రంథాల య చైర్మన్ సత్తు మల్లేష్, బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, తలమడుగు మాజీ జడ్పి టిసి గోక గణేష్ రెడ్డి, మల్లెపూల న ర్సయ్య, పసుల చంటి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి, మండల అధ్య క్షులు షేక్ ఇమామ్, నారాయ ణ రెడ్డి, ఆడే వసంత్ రావ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, సీనియర్ నాయకులు నలి మేల నవీన్ రెడ్డి, ఫెరోజ్, సము ల్లాఖాన్, ఆఫ్సర్, రహీంఖాన్, వాసిం రంజాని తదితరులు పాల్గొన్నారు.

